DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 05-01-2026

## మేడారం పనులపైనిర్లక్ష్య మెందుకో..?!!

- ఇంకాపనులు కొనసాగడంలో అంతర్యం,,
- జాతరకు వేళాయె భక్తులు వస్తుండె,,
- నిర్లక్షం వీడకపోతె చర్యలు తప్పవని హెచ్చరిక,,
- పర్యటించి పనులుపరిశీలించి అసంతృప్తి వ్యక్తం,,



9 లో

# పర్యాటకం పై పట్టింపేది


## అధ్వానంగా వైరా రిజర్వాయర్

- ఎటు చూసిన మద్యం సీసాలు
- చెత్త చెదారం
- వెలగని లైట్లు
- సౌకర్యాలు నిల్లు
- అసౌకర్యాలు ఫుల్
- పారిశుధ్య లోపం

**వైరా, డిడి 9వార్త:** పర్యాటక ప్రదేశాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయి. వాటిని చూడగానే మనస్సుకు హాయినందిస్తాయి. మనిషి ఎన్ని సమస్యలో ఉన్న పని ఒత్తిడిలో భారాన్ని తగ్గించుకోవలన్న అలా కాస్త సమయాన్ని పర్యాటక ప్రదేశాలపై పెట్టాల్సిందే. ప్రస్తుత మారుతున్న జీవన విధానంలో పెరుగుతున్న అనారోగ్య కారణాల వలన సేద తీరడానికి చాలా మంది టూరిజం పై ఎక్కువ మక్కువ చూపుతున్నారు. కానీ ఈ మధ్య అవి ఏమాత్రం ఉపయోగపడటం లేదు. కేవలం అవి మందుబాబులకు, ప్రేమికులకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. నిత్యం బిజీ బిజీగా గడిపే వ్యక్తులు వృద్ధులు,ఆడవారు చిన్నపిల్లలు సాయంత్రం అయితే ఆహ్లాదకరంగా ఉన్న ప్రదేశాలకు సేదతీరేందుకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ దృశ్యాలు చూడాల్సి వస్తుందోనని.



2 లో






### ఆదిదేవతలపండుగ...

## ఆదివాసి సంస్కృతినిండుగ!!

- సమ్మక్క సారలమ్మ గాద్దెల పునరుద్దరణప్రజల ఆకాంక్ష...
- శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆసియా ఖండంలోఖ్యాతి..
- పెద్ద జాతరగా కీర్తి పొంది సంస్కృతి సంప్రదాయలు దేశంలో
- సీతక్క కృషి ఎనలేనివిధంగా ఉంది..
- ములుగుజుల్లాకాంగ్రేసుపార్టి ఎస్టి సెల్ నేత మహిపతిరచనారావు



10 లో



## ఊరి మధ్యలో మిల్లు... రోగాలు ఫుల్!

- నిబంధనల తుంగలోతొక్కి నిర్వహణ
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- దుమ్ము,దుర్వాసనలతో అల్లాడుతున్న గిరిజనం
- మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం

11 లో



పర్యాటక ప్రదేశాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయి. వాటిని చూడగానే మనస్సుకు హాయినందిస్తాయి. మనిషి ఎన్ని సమస్యలో ఉన్న పని ఒత్తిడిలో భారాన్ని తగ్గించుకోవ లన్న అలా కాస్త సమయాన్ని పర్యాటక ప్రదేశాలపై పెట్టాల్సిందే. ప్రస్తుత మారుతున్న జీవన విధానంలో పెరుగుతున్న అనారోగ్య కారణాల వలన సేద తీరడానికి చాలా మంది టూరిజం పై ఎక్కువ మక్కువ చూపుతు న్నారు. కానీ ఈ మధ్య అవి ఏమాత్రం ఉపయోగపడటం లేదు. కేవలం అవి మందుబాబులకు, ప్రేమికులకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. నిత్యం బిజీ బిజీగా గడిపే వ్యక్తు లు వృద్ధులు,ఆడవారు చిన్నపిల్లలు సాయంత్రం అయితే ఆహ్లాదకరంగా ఉన్న ప్రదేశాలకు సేదతీరేందు కు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ దృశ్యాలు చూడాల్సి వస్తుందోనని.

# పర్యాటకం పై పట్టింపేది

## అధ్వానంగా వైరా రిజర్వాయర్

**వైరా, డిడి 9వార్త :**

### వైరా రిజర్వాయర్


ఖమ్మం జిల్లా లోని వైరా రిజర్వాయర్ కు ప్రత్యేక ప్రాముఖ్యత చరిత్ర ఉన్నది. ఈ జలాశయంను స్వాతంత్రానికి ముందు నిజాం కాలంలో నిర్మించారు. ఈ జలాశయం త్రాగు నీరు, సాగు నీరుకు అలాగే ఎంతోమంది మత్స్యకారుల జీవనోపాధికి ఉపయోగపడుతుంది. ఒక పక్క పచ్చని చేలు వాటి నుంచి వీచే చల్లని గాలి మరోపక్క జలాశయం మధ్యలో వాకింగ్ కు అనుకూలమైన దారితో ఈ రిజర్వాయర్ చూడాటానికి ఆకర్షనీయంగా ఉంటుంది. వర్షా కాలం వస్తే ఈ జలాశయం నిండి అలుగుల ద్వారా నీరు ప్రవహిస్తూ వాటర్ ఫాల్ ల అద్భుతంగా ఉంటుంది. ఈ ప్రదేశం ను చూడటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండి చాలా మంది సందర్శకులు వస్తుంటారు. దీంతో ఇది టూరిజం ప్రాంతం గా మారి టూరిస్ట్ ల తాకిడి పెరిగింది. కానీ ప్రస్తుతం వైరా రిజర్వాయర్ పారిశుధ్య లోపం తో అపరిశుభ్రంగా ఉంది.


### అధ్వానంగా వైరా రిజర్వాయర్*

రిజర్వాయర్ కు ఉదయం సాయంత్రం సమయాల్లో రోజు చాలా మంది వాకింగ్ కు మరికొంతమంది ఫ్యామిలీతో సరదాగా గడపడానికి వెళ్తూ ఉంటారు. ఐతే ఈ టూరిజం నిర్వహణ చాలా అద్వానంగా ఉందని ఎటు చూసిన మద్యం బాటిల్స్ చెత్త చెదారం తో నిండి ఉందని సందర్శకులు చెపుతున్నారు. అసలు పర్యాటకం పై అధికారులకు పట్టింపేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పర్యాటక ప్రదేశాన్ని ఇలా అశుభ్రంగా చెత్త చెదారం తో ఉంచడం ఏంటా?అని మండిపడుతున్నారు. ఇక్కడ కి వస్తే ఆరోగ్యం ఏమో కానీ అనారోగ్య భారిన పడేటట్లు ఉన్నామని సందర్శకులు ఆరోపిస్తున్నారు. *వెలగని లైట్లు* రిజర్వాయర్ కట్టపై ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు వెలగకపోవడంతో అంధకారం లోనే రిజర్వాయర్ దర్శనమిస్తుంది. చీకటిగా ఉండటంతో పాములు,తేల్లు వస్తున్నట్లు వాకర్స్ చెపుతున్నారు. అంతే కాకుండా ఆ చీకటిలోనే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని లైట్లు వెలగపోవడం మరికొన్నిటిని ఆకాతాయిలు పగలకొట్టడం జరిగిందని చెపుతున్నారు. పట్టపగలే అల్లరి మూకలు మద్యం బాటిల్స్ తో రెచ్చిపోతున్నారని ఇక సాయంత్రం రాత్రి సమయాల్లో ఐతే చెప్పక్కర్లేదని అంటున్నారు. చిన్నపిల్లలు ఆడవారితో వెళ్ళాలి అంటే ఇబ్బంది పడుతున్నట్లు పర్యాటకులు చెపుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. *సౌకర్యాలు నిల్


### సౌకర్యాలు

విషయానికి వస్తే అన్ని అంతంత మాత్రంగానే ఉన్నాయని జలాశయం పక్కనే ఉన్నా దాహం వేస్తే తాగడానికి ఎక్కడ చుక్క నీరు దొరకదని మంచి నీటి సదుపాయం లేదని పర్యాటుకులు వాపోతున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతం అంత పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగి ఘోరంగా ఉందని సంభంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని టూరిజం ప్రాంతం అయినా వైరా రిజర్వాయర్ను అధికారులు ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారని ఇటు స్థానికులు అటు సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైరా రిజర్వాయర్ ను అభివృద్ధి చేసి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించే విధంగా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఆకతాయిలపై పోలీస్ లు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.









# అమెరికన్ సైన్యాలు చేసే అక్రమ అరెస్టును ఖండించండి!

- అమెరికన్ సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం నశించాలి.
- వెనిజులా నుంచి అమెరికన్ సైన్యాలు వెనుతిరగాలి.
- సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.




**డిడి9వార్త / రామగుండం జనవరి 5:**

వెనుజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యం చేసుకొని, ఆదేశ అధ్యక్షుడు ఐన నీకోలాస్ మధురో ఆయన భార్యన సిలియా ఫ్లోరస్ అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గోదావరిఖనిలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో తేది :04012026. న నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ లు మాట్లాడుతూ అమెరికా ఐక్య రాజ్యసమితి నియమాలను ఉల్లంఘించి, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి, వెనిజులా దేశం లోని ఆయిల్ సంపదలను, నిక్షేపాలను కొల్లగొట్టడానికి తప్పుడు ఆరోపణలతో వెనిజులా దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికన్ సైన్యాలు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.వెనుజులా సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఈ చర్యలను మానుకోవాలని వెనిజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాయడం ఆ దేశ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అమెరికా ఏ విధంగా తొలగిస్తుందని ప్రశ్నించారు.ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై అమెరికా దాడిగా అభివర్ణించారు. ప్రపంచ దేశాల ప్రజలు అమెరికా చర్యలను తీవ్రంగా ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, జీ మల్లేశం,ఎం కొమరయ్య, ఐ ఎఫ్ టీ యు నాయకులు పి మొండయ్య,ఎన్ రాజేందర్, గుండు రాజయ్య,ఎస్ ప్రసాద్, కే ఎల్లయ్య, కే ధర్మేందర్,ఏ చంద్రయ్య,గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# విచిత్ర వేషధారణతో కోతులను బయటికి పంపుతున్న దృశ్యం

- ఎక్లాస్ పూర్ గ్రామ పాలకమండలి ప్రజలు.
- గ్రామాల నుండి కోతులను బయటకు పంపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాం.



**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 5:**

ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ పాలకమండలి గ్రామ ప్రజలు యువత అందరు కలిసి గ్రామం నుండి కోతులను బయటకు పంపడానికి ఎలుగుబంటి మరియు విచిత్ర వేషధారణతో గ్రామం నుండి కోతులను బయటికి పంపడానికి ఓ ప్రయత్నం చేయడం జరిగింది కోతులు ఊరు నుండి బయటకి పోతున్నాయి కానీ ఎప్పటికీ కోతులు రాకుండా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారులు దృష్టి పెట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామాలలో కోతులను బయటికి పోయే విధంగా చేయాలని పాలకమండలి ప్రజలు కోరుతున్నారు,కోతుల వలన రోజువారి పనులు చేసుకోలేకపోతున్నారు పిల్లలపైన వృద్ధుల పైన పడి కొరుకుతున్నాయి తీవ్రమైన భయాందోళనకు ప్రజలు గురి అవుతున్నారు పంట పొలాలు మొక్క జొన్న కూరగాయలు చిక్కుడుకాయలు పండ్ల చెట్లు ఏమున్నా కోతులు ఎగబడి తింటూ ఒక్కటి కూడా లేకుండా చేస్తున్నాయి గందరగోళం చిందరవందర నిత్యం కళ్ళముందే కోతులు ధ్వంసం చేస్తున్నాయి రైతులు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు అన్నిటిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా వచ్చిన పాలకమండలి ప్రజలు యువత కలసి ఓ ప్రయత్నం చేయడం జరిగింది ప్రస్తుతం పారిపోతున్నాయి కానీ శ్వాసితమైన పరిష్కార మార్గం ప్రభుత్వం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు యువత గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.




# ఉత్సహంగా... ఉల్లాసంగా

**మహాదేవపూర్ జనవరి 4( డిడి 9వార్త )**

మూడు దశాబ్దాల కిందటి పాఠశాల వాతావరణంలో అప్పటి స్మృతులను నెమరు వేసుకుంటూ, తమకు జ్ఞాన బోధ చేసిన గురువులను చంద్రునికో నూలు పోగులా సత్కరించుకుని విద్యార్థులు చేసిన సందడి కి మండల కేంద్రంలో ని హైస్కూల్ ఆవరణ వేదిక అయింది. 199495 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు నిర్వహించుకున్న ఈ కార్యక్రమంలో ముందుగా గురువులకు సన్మానం చేశారు. అనంతరం చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, గురువులు సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లయ్య , మోహన్, జైపాల్ రెడ్డి, అంకమ్మ, దేవరాజ్, బిక్షపతి, లతో పాటు విద్యార్థిని విద్యార్థులు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము విద్యను అభ్యసించిన పాఠశాల అభివృద్ధి లో భాగంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ఒక లక్ష రూపాయలను డొనేషన్ గా ఇవ్వడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక మేరకు గ్రంథాలయాలకు పుస్తకాలను కూడా డొనేట్ చేస్తామని హామీ ఇచ్చారు.

# పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**భూపాలపల్లి జనవరి 4( డిడి 9వార్త )**

భూపాలపల్లి పట్టణ ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం నాడు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్ బ్యాలెన్స్ పనులు, ఆడిటోరియం బ్యాలెన్స్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. భవిషత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారు పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు






# పయనీర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మేఘా హెల్త్ క్యాంప్

**ఎల్ బి నగర్ (డి డీ9 వార్త) :**

ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యనైన నయం చేసుకోవచ్చు అని బీఎన్ రెడ్డి నగర్ పయనీర్ ఆస్పత్రి ఎండి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం వనస్థలిపురంలోని ఎన్జీవోస్ కాలనీలో పయనీర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో పల్మనరీ ఫంక్షన్ టెస్ట్,డెంటల్ చెక్ ఆఫ్,కంటి పరీక్షలు, బీపీ,షుగర్ టెస్ట్ లు చేసి మందులు కావాల్సిన వారికి ఉచితంగా మందులు అందించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి ఎండి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపులో సుమారు 300మందికి వైద్య పరీక్షలు చేసినట్లు జనరల్ మెడిసిన్,జనరల్ సర్జన్, డెంటిస్ట్,ఆప్తమలజిస్ట్,పల్మనాలజిస్ట్ వైద్యులు శిబిరానికి వచ్చిన వారికి సేవలు అందించినట్లు తెలిపారు.ఈ క్యాంపు కు విశేష స్పందన లభించిందని పయనీర్ ఆస్పత్రి అన్ని రకాల వైద్య సేవలలో ముందుందని ఆయన తెలిపారు.ఆస్పత్రిలో న్యూరో,గ్యాస్ట్రో, ఫల్మానాలజీ,పిడియాట్రిక్,క్రిటికల్ కేర్,ల్యాపరోస్కోపి,ఆర్తో వంటి సేవలు పయనీర్ హాస్పిటల్ ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయనీయర్ హాస్పిటల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి,జీఎం రవీందర్ రెడ్డి,ముత్యాలు గౌడ్, శ్రీనివాస్,ప్రకాశ్,ఎన్జిఓస్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ లో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి.4:**

ఆదివారం మహిళ,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా, అంధత్వం ఉన్నవారికి చీకటిని అవకాశంగా మరియు అభ్యాసాన్ని స్వేచ్ఛగా మార్చిన దార్శనికుడిని మేము గౌరవిస్తాము, అతని విప్లవాత్మక ఆవిష్కరణ ఆరు సాధారణ చుక్కలను జ్ఞానం, గౌరవం మరియు స్వాతంత్ర్యం యొక్క శక్తివంతమైన భాషగా మార్చింది, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి విద్య మరియు సమాన అవకాశాలకు తలుపులు తెరిచింది అని తెలిపారు.ఈ సందర్భంగా అంధుల సంక్షేమం, ఆరోగ్యం, ప్రభుత్వ పథకాల అమలు, వారి సమస్యలు-ఆవశ్యకతలపై విస్తృతంగా చర్చించబడింది. అంధుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జూనియర్ అసిస్టెంట్ హరీష్ మరియు బిక్షపతి, ఇతర శాఖా సిబ్బంది, అలాగే పెద్దఎత్తున అంధులు పాల్గొన్నారు.



# మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ను రద్దు చేయాలి

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**

మండలంలోని మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ను, రద్దు చేసి పాత మున్నేరు ప్రాజెక్టుని పునరుద్ధరించాలని, గార్ల మండలం అఖిలపక్ష, జేఏసీ రైతుకమిటీ నాయకులు రాష్ట్ర సిపిఐ శాసన పక్ష నేత కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ మేరకు ఆదివారం కూనంనేని సాంబశివరావు గార్ల విచ్చేసిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సాంబశివరావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, వారికి హామీ ఇచ్చినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. అఖిలపక్ష నాయకులు లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, సక్రు, గౌని ఐలయ్య పాల్గొన్నారు.



# పార్టీ నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు..

- **ఈనెల 7వ తేదీన జిల్లా కు రానున్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్..**

**మణుగూరు. జనవరి 4 (డి డి 9వార్త)**

కొత్తగూడెం పట్టణంలో ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 7వ తేదీన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల. తారక రామారావు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది అని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. ఈ సమావేశంలో కెటిఆర్ జిల్లా పర్యటన సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలు ,తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ,కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా. వెంకటేశ్వరావు, అశ్వారావు పేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ.నాగేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్.హరిప్రియ, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల.రాజేందర్,మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, వైరా నియోజకవర్గ నాయకులు లకవత్. గిరిబాబు మరియు జిల్లా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గోదావరిఖని బస్ మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

**డిడి9వార్త / రామగుండం జనవరి 5:**

- **ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న డిపో మేనేజర్.**
- **ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సులు నడిపించాలి.**
- **సి పి ఐ (ఏం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా.**



రామగుండం మండలం,అంతర్గాం, పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు మరియు ఎక్లాస్ పూర్ గ్రామానికి ఆర్.టి.సి. బస్ సౌకర్యం గతంలో 34 సార్లు ట్రిప్పులు రావడం, వెళ్ళడం జరిగేది. కానీ ప్రస్తుతం గత 2 సం||రాల నుండి ఆర్.టి.సి. బస్ ఎక్లాస్ పూర్ రావడం లేదు. దానీ వలన నిత్యవసర పనులు చేసుకొనే వారు అనగా పనులకు వెళ్ళేవారు, విద్యార్థులు, హాస్పిటల్కు వెళ్ళువారు, మార్కెట్, బ్యాంక్ తదితర అవసరాల కొరకు వెళ్ళేవారు చాలా ఇబ్బందులు పడుచున్నారు. వీరు తప్పని పరిస్థితులలో ఆటోలలో వెళ్ళడం వలన వారు ఆర్థికంగా నష్టపోవుచున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యం పొందాలనుకుంటే గ్రామ ప్రజలు ప్రక్క గ్రామమైన ఇస్సంపేటకు కాలినడకన వెళ్ళుచున్నారు. కాలినడకన వెళ్ళడం వలన మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడుచున్నారు.

గోదావరిఖనికి వారి అవసరాల కొరకు వచ్చి, రాత్రి సమయాలలో సరైన బస్ లేకపోవడం వలన వారు ఇక్కడే నిలిచిపోయే పరిస్థితి ఉన్నది. ఇట్టి విషయమే అనేకసార్లు గోదావరిఖని డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా తగు రీతిలో స్పందించకుండా చర్యలు తీసుకోకుండా తన ఇష్టం వచ్చిన రీతిలో డిపో మేనేజర్ వ్యవహరిస్తున్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గ్రామ ప్రజల సహకారంతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ప్రభుత్వ ఆశయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.మహిళలు, విద్యార్థులు, వృద్ధుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని మా గ్రామానికి ప్రతి రోజు 3 సార్లు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.జూపాక శ్రీనివాస్ సి పి ఐ (ఏం ఎల్ ) మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి,గుమ్మడి వెంకన్నఅంతర్గాం మండల కార్యదర్శి,తోకల రమేష్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన జిల్లా స్థాయి వంటల పోటీలు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 4:**

పాఠశాల విద్యాశాఖ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లా స్థాయి వంటల పోటీలు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు.

జిల్లాలోని 18 మండలాల నుండి ఒక్కో మండలాన్ని ప్రతినిధ్యం వహిస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

పోషకాహారం, సమతుల్యత, పరిశుభ్రత అంశాలను ప్రాతిపదికగా చేసుకుని పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతి కురవి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ నేరడకు, ద్వితీయ బహుమతి కేసముద్రం మండలం జెడ్పిహెచ్ఎస్ కల్వలకు, తృతీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌కు లభించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో రుచికరంగా, పరిశుభ్రంగా భోజనం సిద్ధం చేయడం అభినందనీయమని తెలిపారు. ఇదే విధమైన నాణ్యమైన ఆహారాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని సూచించారు.



పోటీలకు జడ్జీలుగా న్యూట్రిషన్ నిపుణులు శ్రీనివాస్, దీప్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రధానోపాధ్యాయులు భూక్య సిరినాయక్, మధ్యాహ్న భోజన జిల్లా ఇన్‌చార్జి శ్రీ గణేష్ పాల్గొన్నారు.

# ట్రంప్ ప్రపంచ శాంతికి వ్యతిరేకి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో అమెరికా సామ్రాజ్య వాదానికి ట్రంపు కు వ్యతిరేకంగా ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లాటిన్ అమెరికా దేశమైన వెనుజులా ప్రభుత్వాన్ని సైనిక చర్యతో కరాకాస్ నగరాన్ని బాంబులతో పేర్చి అధ్యక్ష భవనాన్ని అమెరికా సైన్యంతో చుట్టుముట్టి ఆ దేశ అధ్యక్షుడు నికోలోస్ మధురోను ఆయన సతీమణి నీ అక్రమంగా అరెస్టు చేసి న్యూయార్క్ పట్టణానికి తరలించడానికి తీవ్రంగా ఖండించినారు. అమెరికా సామ్రాజ్యవాది యుద్ధోన్ మాది ట్రంపు వాషింగ్టన్ పాలకులు ప్రపంచ శాంతికి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సైన్యంతో బాంబులతో నగరాన్ని పేల్చివేసి ప్రజాస్వామ్యక వామపక్ష ప్రభుత్వాన్ని కులదొయడాన్ని ఎంసిపిఐయు పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని అంతర్జాతీయ న్యాయ



సూత్రాలను కాపాడుతూ అమెరికా పాలకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. వెనుజుల ప్రజా ప్రభుత్వం నీ ఆ దేశ ప్రజల హక్కులను సర్వ భూమతాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రపంచ ప్రజలపై ఉన్నదని ప్రపంచ యుద్ధోను మాదిట్రంపు చర్యలను ఖండించాలని కోరినారు. సామ్రాజ్యవాద కాంక్షతో వెనిజులా దేశం లో ఉన్నటువంటి ఖనిజ సంపద దోచుకోవడానికి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దేశ సంపదను కొల్లగొట్టడానికి ఈ దుశ్చర్యలకు పాల్పడ్డాడని అన్నారు. రానున్న రోజులలో అమెరికా సామ్రాజ్యవాదం విస్తరించడానికి సైనిక చర్యలతో అభివృద్ధి చెందుతున్న దేశాలపై దండయాత్ర చేసి ప్రపంచ పోలీస్ నేనే అని విర్రవీగుతూ ఆక్రమించుకోవాలని చూస్తున్నాడని వెనుజులా ప్రభుత్వాన్ని కూలదోయడాన్ని ప్రపంచ ప్రజలు గమనించాలని అన్నారు. మొదటి ప్రపంచ యుద్ధంలో రెండో ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన సామ్రాజ్యవాదం మళ్లీ బుసలు కొడుతుందని అన్నారు సోషలిస్టు ప్రభుత్వాలు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న సమయంలో అమెరికాలో వామపక్ష నాయకుడు మేయర్ గా ఎన్నికగావడం ప్రపంచం మొత్తం సోషలిస్టు రాజ్యాలుగా ఏర్పడతాయని భయంతో ట్రంపు ఈ చర్యలకు పూనుకున్నారని అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ట్రంపును వాషింగ్టన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని డిమాండ్ చేసినారు వెంటనే వెనిజులా ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలి అధ్యక్షుడు ఆయన సతీమణి నీ విడుదల చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాస రాజన్న, మాడిశెట్టి చిన్న మల్లయ్య, వేముల శ్రీనాథ్, ఎక్కటి రవీందర్ రెడ్డి, అయితే సూరయ్య, సార సాంబయ్య, సంఘ శంకర్, మతం కుమారస్వామి, గంట రమణక్క తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై చిరువ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచులు..

- **చెత్తను, జంతు కళేబరాలను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని హెచ్చరిక..**



**మణుగూరు. జనవరి 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం, సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నాడు సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఇద్దరూ గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి బస్ డిపో వద్దనుండి అంబేద్కర్ సెంటర్ వరకు కాలినడకన పర్యటిస్తూ..రోడ్డుప్రక్కన వ్యాపారాలు నిర్వహించుకునే చిరు వ్యాపారులకు, మరియు చేపలు,చికెన్ & మటన్ షాపుల వ్యాపారస్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చెత్తను, జంతు కళేబరాలను రోడ్డు పక్కన, ఎక్కడ పడితే అక్కడ పారవేయడం వలన పారిశుధ్య సమస్యలు ఏర్పడి,తద్వారా స్థానిక ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని కావున వ్యాపారస్తులు అందరూ తమ చెత్తను,వ్యర్థాలను సంబంధిత గ్రామ పంచాయతీ ట్రాక్టర్ సిబ్బందికి అందజేయాలని, అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో,శుభ్రమైన నీటిని వినియోగించి వ్యాపారాలను చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన. మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల. సురేష్, మరియు వార్డు సభ్యులు మదాడి.రాజేష్, ఎస్ కె. రహీమ్ పాషా, ఊకె.కృష్ణవేణి, ఎమ్.రాజేష్, కొలపిన్ని.మానస, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. గణేష్ రెడ్డి, ఎస్ కె. ఇస్మాయిల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్ స్తంభాన్ని ఢీకొట్టి యువకుడు మృతి

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (మరిపెడ బంగ్లా) జనవరి 4:**



సిగ్నల్ స్తంభాన్ని ఢీకొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన మరిపెడ బంగ్లా బుర్హాన్ పురం లో చోటు చేసుకుంది.ఎస్ ఐ వీరభద్రరావు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఉ.10:30 గంటల సమయంలో బుర్హాన్ పురం శివారు ప్రాంతంలో తిరుమలయ పాలెం బచోడు తండా గ్రామానికి చెందిన ధరావత్ రవీందర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బుర్హాంపురం శివారు జాతీయ రహదారి నెంబరు 365 మూల మలుపు వద్ద ఉన్న సిగ్నల్ స్తంభం నీ డీ కొట్టి అక్కడికి అక్కడే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు రోడ్డు భద్రతా నియమాలని కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్ ఐ వీరభద్ర రావు ప్రజలకు సూచించారు.

# ప్రజాస్వామ్యంలో పైసలు ఎప్పుడు గెలువవు...

- **ప్రజల మన్ననలు పొందితేనే విజయాలు సాధ్యం**
- **అధికారంలో లేకపోతేనే వందకోట్లు ఖర్చు చేసిన మంథని ఎమ్మెల్యే**
- **నాది ఓటు..పదవితో సంబంధం కాదు..పేగు బంధమే**
- **దుద్దిళ్ల అరాచకాలను ఎండగట్టేలా చైతన్యం రావాలే**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మహాదేవపూర్ జనవరి 4( డిడి 9వార్త )**

ప్రజాస్వామ్యదేశంలో ఎప్పుడు పైసలే గెలుస్తాయనుకోవద్దని, డబ్బున్న ఎంతో మంది నాయకులు ఓటమిని చవిచూశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం నాడు మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మధన్న ఐదు వందలో వెయ్యో ఇస్తే గెలిచేవాడని అనేక మంది తనతో అంటుంటారని, కానీ ఎప్పుడు అలా పైసలు గెలువయని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ,ఎన్టీరామారావు, చిరంజీవి లాంటి వాళ్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయారని, మరి వాళ్లకు డబ్బులు లేవా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో మాత్రం అందుకు బిన్నంగా జరుగుతున్న తీరుపై ఆలోచన చేయాలన్నారు. ప్రజలను ప్రేమించాలని, వాళ్లతో ప్రేమించబడితే పైసలు లేకున్నా విజయం సాధించ గలమని గ్రామపంచాయతీ ఎన్నికలే నిదర్శనమన్నారు. పదేండ్లు అధికారంలో లేకపోయినా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వంద కోట్ల మేర ఖర్చు చేశారని, రాబోయే ఎన్నికల్లో ఇంకా ఎన్నివేల కోట్లు ఖర్చు చేస్తాడో ఊహించుకోవాలన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో నాలుగు కంపెనీలు పెట్టి తన తమ్ముడిని కలెక్షన్ ఏజెంట్ గా పెట్టుకున్నాడన్నారు. వాళ్లు స్థానికంగా వ్యాపారాలు చేయరని, ఇండ్లు కట్టుకోరని, సింపుల్ గా ఉంటూ పై నుంచి డబ్బుల సంచులు తెచ్చుకుంటారని అన్నారు. గతంలో శ్రీపాదరావు సైతం మనోళ్ల కంటే ఆంధ్రోళ్లకే ఎక్కువ పని చేశారని చెబుతుండేవారని ఆయన గుర్తుచేశారు. తనకు నా ప్రజలతో ఉన్నది ఓటు సీటు సంబంధం కాదని, ప్రజలతో ఉన్నది పేగుబంధమేనని, ఆ బంధంతోనే ఇరువై ఏండ్లుగా మీతో ఉంటున్నానని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ అరాచకాలను ఎండగట్టడంతో మనం విఫలం అవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డు వస్తున్నారని ఎలికేశ్వరం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి వంద ఇండ్లు మంజూరీ చేశారని, అయినా ప్రజలు మాత్రం మారలేదన్నారు. ప్రజలు చైతన్యం అయ్యే వరకు తన పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం లో నాయకులు జక్కు రాకేష్, హర్షిణి, కేదారి గీత, లింగంపల్లి శ్రీనివాసరావు, శ్రీపతి బాపు,కాటారం సర్పంచ్ సడవలి, అలీమ్ ఖాన్, సల్మాన్ ఖాన్, శీలం లక్ష్మి నారాయణ, అరుణ, మధు జక్కయ్య తదితరులు ఉన్నారు.



# పలువురు బాధిత కుటుంబాలకు పరామర్శ

**మంథని, జనవరి 4 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం సెంటనరీ కాలనీ (వకీల్‌పల్లి ప్లాట్స్)లో ఇటీవల మృతి చెందిన కొండ్ర అంజయ్య కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బండి సారయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. తదనంతరం పన్నూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాధరవేణి అయిలమ్మ కుటుంబాన్ని కూడా పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# భారత గడ్డపై సిపిఐ నూరేళ్ల చరిత్ర..

- **18న ఖమ్మంలో జరిగే సభను జయప్రదం చేయండి షాబీర్ పాషా ..**

**కరకగూడెం , జనవరి (డి డి 9 వార్త)...**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టి భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జిల్లా ప్రచార జాతా ఆదివారం కరకగూడెం మండలానికి చేరింది. కరకగూడెం మండలంలో కార్యక ర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యూ నిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోయిందన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టులపై మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధి

చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉందని, ఈ జెండాని ఉమ్మడి జిల్లా ప్రజలు కడుపులోపి పెట్టుకుని ప్రేమించారని ఆయన అన్నారు. పోరా టాల ఖిల్లాగా పేరు పొందిన ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూ నిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జరుగుతుందని, అలాగే పులుసు బొంత ప్రాజెక్టుపై ప్రత్యేకంగా సిపిఐ పార్టీ సర్వతో ఇన్ని సంవత్సరాలనుండి పోరాటాలు చేస్తుందని తెలిపారు దీనిపై ప్రత్యేకంగా ప్రభుత్వానికి విన్నపం చేస్తానని సిపిఐ పార్టీ తరపున షాబిల్ పాషా తెలిపారు ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరకగూడెం మండల కార్యదర్శి వంగరి సతీష్, జిల్లా అధ్యక్షులు




మొన్న లక్ష్మి కుమారి, రాష్ట్ర కార్యసభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, బుడగం సతీష్, బోడ ముత్తయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు....



# సర్పంచ్ గృహంలో అయ్యప్ప పూజ.. రూ.5016 విరాళం

**మంథని, జనవరి 4(డిడి 9 వార్త);**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీ.వీ. రావు గృహంలో ఆదివారం అయ్యప్ప పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్పలకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పల దారి ఖర్చుల నిమిత్తం సర్పంచ్ పల్లె ప్రతిమ గారు రూ.5016/లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరుకురి దత్తుప్రసాద్ రావు-ప్రవీణ, కొప్పుల రవీందర్ రావు-అనిత, అమర, పల్లె తిరుమల రావు-మంజుల,కందుకురి అవినాష్-సాధ్వికతో పాటు భారీ సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# పాత్రికేయున్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ

**మంథని, జనవరి 4. (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్ ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదివారం పరామర్శించారు. సాయి శంకర్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోగా విషయం తెలుసుకున్న గడ్డం వంశీకృష్ణ కమాన్ పూర్ మండలం జూలపల్లి లోని సాయి శంకర్ ఇంటికి వచ్చి పరామర్శించి ప్రమాద విషయాలను తెలుసుకున్నారు. ఆయన వెంట మాదాసు విజయ్ ధన్యవాదములు రవి పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి

**మంథని, జనవరి 4 (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ భవన్ కు నిధులు కేటాయించాలని పాత్రికేయులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆదివారం వినతిపత్రం సమర్పించారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి కి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వచ్చిన సందర్భంగా పాత్రికేయులు బండ సాయి శంకర్ ,జబ్బర్ ఖాన్ , గాది బాలయ్య, దండే కృష్ణలు కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రెస్ క్లబ్ అధ్య భవనంలో నడుస్తోందని తెలిపారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పాతపడ్డ బస్టాండ్ ను తొలగించి ఆస్థానంలో రెండు ఫ్లోర్లు వేసి కింది ఫ్లోర్లో బస్టాండ్ పైన ఫ్లోర్లో ప్రెస్ భవన్ ఏర్పాటు చేయాలని కోరగా దీనికిగాను ఆయన సానుకూలంగా స్పందించారు.







# యురియా వల్ల రైతన్నల కష్టాలు తీరేది ఎన్నడో...

యురియా కొరతతో ప్రజల కష్టాలు ఎప్పటికి తీరుతాయో అంటూ రైతులు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు కాలం నడుస్తున్నప్పటికీ సరిపడా యురియా అందుబాటులో లేకపోవడంతో పంటలపై ప్రతికూల ప్రభావం పడుతోందని వాపోతున్నారు. ఉరియా కోసం సహకార సంఘాలు, వ్యవసాయ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సి వస్తోందని చెబుతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. ఉరియా లేకపోవడంతో వరి, మిర్చి వంటి పంటలకు సమయానికి ఎరువులు వేయలేక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.

- **రైతులకు చాలామందికి షుగర్, బీపీ వంటి ఆరోగ్య సమస్యలతో క్యూలో నిలబడలేక . కళ్ళు తిరిగి పడిపోతున్న రైతులు...**
- **సరైన నీడ, తాగునీటి సౌకర్యాలు కల్పించకపోవడం లేదని రైతన్నల ఆవేదన...**

**పినపాక,జనువరి 4 (డి డి 9 వార్త) ఆర్సి:**

కరకగూడెం, పినపాక మండలంలో యురియా కష్టాలు ఎప్పటికి తీరుతాయో , లేదో అంటూ రైతన్నలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వారి సాగు, సీజన్ కీలక దశలో ఉన్నప్పటికీ సహకార సంఘాలు, వ్యవసాయ కేంద్రాల్లో యురియా సరఫరా సరిపడా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యురియా కోసం తెల్లవారుజామునే వచ్చి గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

ముఖ్యంగా క్యూలో నిలబడిన రైతన్నల్లో చాలామందికి షుగర్, బీపీ వంటి అనారోగ్య సమస్యలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఎండ వేడికి , గుంపులు గుంపులుగా నిలబడడం వలన కొంతమంది రైతులు అక్కడికక్కడే కళ్ళు తిరిగి పడిపోతున్న ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. సరైన నీడ, తాగునీటి సౌకర్యాలు కూడా కల్పించకపోవడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని అంటున్నారు.

**రైతులకు యురియా ప్రైవేట్ దుకాణాల్లో లభిస్తాయన్న ఆరోపణలు... ?**

యురియా కొరతతో వరి, మిర్చి తదితర పంటలకు ఫైడింగ్ సమయంలో ఎరువులు వేయలేక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ దుకాణాల్లో మాత్రం అధిక ధరలకు యురియా లభిస్తోందని, ఆరోపణలు వెల్లువబడుతున్నాయి. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడం లేదని రైతన్నలు మండిపడుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

వెంటనే మండలానికి సరిపడా యురియా సరఫరా చేయాలని, క్యూల్లో నిలబడే రైతులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, అక్రమ నిల్వలు మరియు అధిక ధరల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.....

# ఎల్టిఆర్ చట్టానికి తూట్లు..

- **అక్రమార్కుల పై అధికారులు నిఘా పెట్టాలి... గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**
- **మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలి...**
- **లక్షల రూపాయలతో ఏజెన్సీ భూములు క్రయ విక్రయాలు...**



**జనవరి 04 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘన చేస్తూ,అక్రమ కట్టడాలు యధేచ్ఛగా జరుగుతున్న అధికారులు నమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదని, గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ విమర్శించారు. ఆదివారం ఆదివాసి గ్రామాలు పర్యటించి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మీడియా ముఖంగా మాట్లాడుతూ. వెంకటాపురం మండల కేంద్రంగా గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న, అధికారులు మాత్రం బెల్లం కొట్టే రాయి వలె ,ఇటు పంచాయతీ అట రెవెన్యూ అధికారుల వ్యవహార శైలి కొనసాగుతుందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం (244) ప్రకారంగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో పొందుపరిచిన,ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ 1939 (ఎల్టిఆర్ )లేదా దాని అనుబంధ చట్టాలైన 1/59 1/70 వంటి పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ గిరిజన నేతలు ఆ చట్టాలని ఉల్లంఘిస్తూ,యధేచ్ఛగా దేచ్ఛగా భూములను క్రయవిక్రయాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన అధికారుల పై మండిపడ్డారు. అక్రమార్కులు ఎల్ టీ ఆర్ చట్టానికి తూట్లు పొడుస్తూ చట్టాల యొక్క లోసుగులను ఉపయోగించుకొని గిరిజనేతరులు భూములు పొందడం లేదా అని అధికారాయంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు తప్ప ఆదివాసులు ఉండరని,మళ్ళీ అడవులకి వెల్లె నివసించే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే వెంకటాపురం మండల కేంద్రంలో జరుగుతున్న గిరిజనేతరుల భూముల క్రయవిక్రయాలు,కొత్త నిర్మాణాలు ఆపాలని అధికారులని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్శిక్ అనిల్,నవీన్,ఆదివాసులు ఉన్నారు.





# జనవరి 18 న ఖమ్మం లో జరిగే బహిరంగ సభ విజయవంతం కోరుతూ మణుగూరు చేరిన ప్రచార జాత..

- **హనుమాన్ టెంపుల్ వద్ద ఘనంగా స్వాగతం పలికిన పట్టణ నాయకులు..**
- **అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన ఎర్రదండు**

**మణుగూరు. జనవరి 4 (డి డి 9వార్త)**

ఈనెల 18 వ తేదీన ఖమ్మం లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే భారీ బహిరంగసభ విజయవంతం కోరుతూ అశ్వాపురం నుండి బయలుదేరిన సిపిఐ ప్రజా ప్రచార జాత ను మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద మండల, పట్టణ నాయకులు మరియు జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ బాషా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి. వెంకటేశ్వరరావు లు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

అనంతరం అక్కడినుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో జరిగిన కార్నర్ మీటింగులో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల. సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ బాషా హాజరై మాట్లాడుతూ... సిపిఐ పురిటి గడ్డ అయిన మణుగూరు నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలని ఐదు లక్షల మందితో జరిగే బహిరంగసభ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యులు పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా. లక్ష్మీ కుమారి,జంగం. మోహనరావు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల. రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల.సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్, ఎడారి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణోత్సవం

**వైరా, జనవరి 4,డిడి 9 వార్త :**




స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆదివారం 2026 వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ దేశాల్లో వాసవి క్లబ్స్ విస్తరించి ఉన్నాయని ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలియజేసారు. గత సంవత్సరం జిల్లా స్థాయిలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. వాసవి క్లబ్ వైభవం వైరా నూతన కమిటీ అధ్యక్షులుగా గుండెల రవికుమార్, కార్యదర్శిగా గుండెల శరన్, కోశాధికారిగా బండారు కృష్ణారావు, సహాయ కార్యదర్శిగా చీకటిమల్ల చలపతి జిల్లా అధికారిగా పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ అవసరం ఉన్న తాను అందుబాటులో ఉంటానని అవసరం అయితే సమస్యను మంత్రులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేద ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులకు తమ బ్యాంకు ద్వారా లోన్లు ఇవ్వటం జరిగిందని ఎల్లప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని విద్యను అందిస్తామని నిరుపేదల దహన సంస్కారం ఖర్చులు భరిస్తామని నిరుపేదలకు కళ్యాణ ఖర్చులను కొంత చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి)

కోడుమూరు దయాకర్,కోడుమూరు కోటేశ్వరరావు, అను మోలు భాస్కరరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు,తాడికొండ రాము,శ్రీనివాసరావు,వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు చింతల వినోద్. రేపాక మనోహర్ ఉడత అశోక్. రామ్మోహన్ రాయల ఈశ్వరి మిర్యాల నాగశ్రీలత చీమకుర్తి మనోహర్ దుపకుంట్ల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాల్గొని వాసవి క్లబ్ విశిష్టతను చేయవలసిన కార్యక్రమాలను వివరించి కొత్త కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రథమ వర్ధంతికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, జనవరి 4 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన వేపచెట్టు మల్లేష్ తండ్రి, వేపచెట్టు వెంకన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం వరప్రసాద్, చింతల శ్రీనివాస రెడ్డి, చింతల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొని వెంకన్న సేవలను స్మరించుకున్నారు.





# తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి గోనె సొలోమోన్ రాజు కి ఇవ్వాలి పాస్టర్స్ క్రిస్టియన్ సంఘాలు

**పెద్దపల్లి జిల్లా, జనవరి 04, (డి డి 09 వార్త)**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టెంట్ క్రిస్టియన్స్ కు సంబంధించిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని కోరిన క్రిస్టియన్ సంఘాలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రార్థిస్తున్నాము అన్ని విధములుగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని 2023 అసెంబ్లీ ఎన్నికలలో మేము కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసినాము.

ఇప్పటివరకు క్రైస్తవులకు ఎలాంటి సహాయ, సహకారాలు అందలేదు మా బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సొలోమోను రాజు కి ప్రభుత్వ నామినేటెడ్ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని అదేవిధంగా వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఇతర పదవులు కేటాయించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగేగోనే సొలోమోను రాజు గత 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేడు వివిధ హోదాలలో పనిచేశారని, రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల పాస్టర్స్ ఫెలోషిప్ల క్రిస్టియన్ సంఘాలు సొలోమోను రాజుకు చైర్మన్ పదవి ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ సంఘంలోని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గంఅధ్యక్షులు రెవరెండ్ ఫాదర్ మార్టిన్,లూథర్ పాకాల ఫాస్టర్స్ సాత్విక్, హోసన్న సువార్తికులు, శ్రీనివాస్ కోలా, పాస్టర్ మోజస్ పాస్ట్ సామ్యూల్, క్రిస్టియన్ సభ్యులు పాల్గొన్నారు.



# 3వ వార్డులో మురికి నీటి సమస్యకు పరిష్కారం..

- **సర్పంచ్ చిందం మహేష్ చర్యలు**

**మంథని, జనవరి 4 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 3వ వార్డులో గత కొంతకాలంగా మురికి నీరు రోడ్డుపైకి చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను గ్రామస్థులు పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ దృష్టికి తీసుకువచ్చారు.

సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ చిందం మహేష్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. మురికి నీరు రోడ్డుపైకి రాకుండా డ్రైనేజ్‌కు అనుసంధానం చేసే విధంగా పైప్‌లైన్ ఏర్పాటు చేయించి, మురికి కాలువకు అటాచ్ చేసే పనులను వెంటనే ప్రారంభించారు. ఈ చర్యలతో మురికి నీరు సక్రమంగా డ్రైనేజ్‌లోకి వెళ్లేలా సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ తీసుకున్న తక్షణ చర్యలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**బోనకల్, జనవరి 04,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దుర్గ మల్లేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.18 మంది అయ్యప్ప స్వాములకు రావుట్ల సత్యనారాయణ చారి గురుస్వామి మెట్టల నాగరాజు గురు స్వాములు ఇరుముడి దారణ గావించారు.సుమారు 500 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఇరుముడి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంటింటికీ మద్యం కాదు.. విద్యా–వైద్యాన్ని చేరవేయాలి

- **సిండికేట్ మద్యం విధానాన్ని వెంటనే రద్దు చేయాలి -- గద్దల రామకృష్ణ**

**అశ్వాపురం, జనవరి 2 (డిడి9 వార్త):**

అశ్వాపురం మండలంలో విస్తరిస్తున్న బెల్ట్ షాపుల వ్యవస్థను వెంటనే నియంత్రించి, సిండికేట్ మద్యం విధానాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ, మండలంలోని 24 పంచాయతీల పరిధిలోని 69 గ్రామాల్లో సుమారు 609 బెల్ట్ షాపులు అక్రమంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని నిర్వాహకులు, అధికారుల నిర్లక్ష్యంతో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పడుతున్నాయని విమర్శించారు. గతంలో పట్టణాలకే పరిమితమైన బెల్ట్ షాపులను మారుమూల గ్రామాలకు విస్తరించి, గ్రామాలను తాగుబోతుల గ్రామాలుగా మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 1 ముందు, తర్వాత రెండు రోజుల్లో సుమారు రూ.50 లక్షల సిండికేట్ మద్యం వ్యాపారం జరిగినట్లు ఆరోపించారు. బెల్ట్ షాపుల స్థానంలో విద్యా, ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు విద్యా-వైద్య సేవలు చేరవేయాలని కోరారు. వైన్స్‌లో లభించని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో లభించడం అక్రమాలకు నిదర్శనమని అన్నారు. సిండికేట్ విధానాన్ని తక్షణమే నిలిపివేసి, అన్ని బ్రాండ్లను వైన్స్‌లలో అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి శేఖర్, అశ్వాపురం గ్రామ యువజన అధ్యక్షుడు మురికిపూడి అశోక్, అరసవెల్లి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- **ఎంపీకి వినతిపత్రం సమర్పణ.**

**మంథని జనవరి 4. (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ మండలం లోని కమాన్ పూర్ గ్రామ పంచాయతి పరిధి లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని బి ఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మరియు నాయకులు తోట రాజ్ కుమార్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆదివారం వినతి పత్రం సమర్పించారు. కమాన్ పూర్ మండల కేంద్రం లో పలు అభివృద్ధి పనులకు కావాల్సిన మొత్తం రూ. అంచన వ్యయం తో పాటు వాటి పరి పాలనను సభ్యుల నిర్వహణ అనుమతులు ఎంపీ నిధుల నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి మంజూరు చేయించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను 30 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేసి బిల్డింగ్ ఏర్పాటు చేయాలని, కమాన్ పూర్ X రోడ్ నుండి జూలపల్లి ఓసిపి 1 రోడ్ వరకు రోడ్ విస్తరణ చేసి సెంట్రల్



లైటింగ్ ఏర్పాటు చేయాలని, శ్రీ ఆదివారహ స్వామి ఆలయ అభివృద్ధి పనులు మరియు వంటగది డైనింగ్ హాల్ ఏర్పాటుతో పాటు కమాన్ పూర్ నుండి గుడికి వెళ్ళే రహదారి పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. కమాన్ పూర్ బస్ స్టాండ్ ,మరియు లైబ్రరికీ నూతన భవనం ఏర్పాటు కోరారు. పెద్ద చెరువుకు వెళ్ళు దారికి . రోడ్ తో పాటు కట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ తో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆ వినోద్ పత్రంలో పేర్కొన్నారు. దీనికిగాను ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించారు.

# మర్కోడ్ గుట్టకు మోక్షం ఎప్పుడు

మేడారం మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మర్కోడ్ గుట్ట మార్గం భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు మేడారానికి తరలివస్తుండగా, మర్కోడ్ గుట్ట మీదుగా వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై గుంతలు, కుంగిపోయిన భాగాలు, సరైన మరమ్మతులు లేకపోవడం వల్ల వాహనాలు వెళ్లడం కష్టసాధ్యంగా మారిందని చెబుతున్నారు. మేడారం జాతర గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవం కావడంతో, ఇలాంటి కీలక మార్గాలను ముందుగానే సురక్షితంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



- **మహాజాతర మర్కోడ్ గుట్టకు రోడ్డు మరమతులు జరిగేన...?**
- **లక్షలాది భక్తులకు అంతరాయం తప్పదా..?**
- **జాతరకు వెళ్లే ప్రధాన రహదారి సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందా...?**

**పినపాక,జనువరి 4 (డి డి 9 వార్త) ఆర్చి:**

మేడారం మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రాకపోకల విషయంలో మర్కోడ్ గుట్ట మార్గం తీవ్ర అంతరాయంగా మారిందని స్థానిక ప్రజలు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆళ్లపల్లి - మర్కోడ్ ప్రధాన రహదారి నుంచి మర్కోడ్ గుట్ట మీదుగా మేడారానికి వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివచ్చే నేపథ్యంలో, ఈ మార్గం కీలకమైనదిగా ఉన్నప్పటికీ తగిన మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. వర్షాకాలంలో ఏర్పడిన గుంతలు, కుంగిపోయిన రోడ్డు, సరైన గుంటలు లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు వెళ్లడం కష్టసాధ్యంగా మారింది. రాత్రి సమయంలో వెలుతురు సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రమాదాల భయం పెరుగుతోందని భక్తులు చెబుతున్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలతో కలిసి వచ్చే భక్తులకు ఈ మార్గం మరింత ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మేడారం జాతర అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, గిరిజన సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తున్న మహోత్సవం. అలాంటి జాతరకు వెళ్లే ప్రధాన మార్గాలు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మర్కోడ్ గుట్ట మార్గం అభివృద్ధి చేస్తే ఆళ్లపల్లి, మర్కోడ్ పరిసర గ్రామాల ప్రజలకు కూడా శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని చెబుతున్నారు.

**ఎమ్మెల్యే సారు ఒకసారి దృష్టి సారించండి....**

ఈ నేపథ్యంలో శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సార్ ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి, మేడారం జాతరకు ముందే ప్రధాన రహదారితో పాటు మర్కోడ్ గుట్ట మార్గాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణమే రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు ఒకే గొంతుతో విజ్ఞప్తి చేస్తున్నారు. మేడారం జాతర సజావుగా జరిగేందుకు ఇది అత్యవసరమని ప్రజల ఆవేదనగా వ్యక్తమవుతోంది...

# సర్పంచ్ గా గెలిచాడని తలనీలాలు సమర్పించిన అభిమాని

- **తిరుపతి దేవస్థానంలో తలనీలాలు సమర్పించిన బానోతు సైదా**

**బోనకల్,జనవరి 04,(డీడీ9 వార్త):**

తమ అభిమాన నేత సర్పంచ్ గా గెలిచాడని ఆ పార్టీ కార్యకర్త తిరుపతి వేంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బానోతు కొండ సతీమణి బానోతు జ్యోతి దంపతులు అఖండ విజయం సాధించడంతో వారి వీరాభిమానీ ఆనందానికి హద్దులు లేకుండా పోయింది,సర్పంచ్ ఎన్నికల్లో వారు గెలిస్తే తిరుపతి వచ్చి తలనీలాల సమర్పణ చేస్తానని ఆ సమయంలో మొక్కుకున్నాడు,మొక్కుకున్న విధంగానే ఆదివారం బానోతు సైదా స్వామి వారి సన్నిధికి వచ్చి తలనీలాలు సమర్పించి మొక్కు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తన అభిమాన నాయకుడు కొండా పట్ల అతని కున్న అమితమైన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ ఘటన స్థానికంగా ఆసక్తికరంగా మారడంతో పలువురు గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.అభిమాని భక్తి, విశ్వాసాన్ని చూసి స్థానికులు ప్రశంసలు కురిపించారు.ఈ సంఘటన ప్రస్తుతం బోనకల్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



# ఆదివాసీల ఆనవాళ్లు... భవిష్యత్తు తరాలకు పుస్తక రూపంలో

- స్వయంగా పుస్తక రచన చేస్తున్న భద్రాచలం ఐటీడీఏ పీవో
- తెరపైకి ఇలవేల్పుల చరిత్ర
- ఆదివాసి ఆనవాళ్లు ...!



**భద్రాచలం, జనవరి 4 డిడి9 వార్త**

భద్రాచలం ఏజెన్సీ అంటేనే పచ్చని అడవులు.... ఆదివాసీల జీవనం... మాఘ పున్నమి పండు వెన్నెల్లో ఇలవేల్పుల జాతరలు...! ప్రకృతి సమతుల్యత... సాంప్రదాయ సజీవం... ఇది ఆదివాసీ సమాజం..ఆదివాసీ తెగల జీవన విధానం. ఈ సజీవ సాక్ష్యాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో అడుగు ముందుకేశారు.ఆదివాసి ఇలవేల్పుల చరితను వెలుగులోకి తెచ్చి భావి ఆదివాసీ సమాజానికి అందించేందుకు పూనుకున్నారు. తలపతులు, ఆర్తి బిడ్డల బృందం కొండ కోనల్లో సేకరించిన సమాచారం పుస్తక రూపం దాల్చుతుంది. స్వతగా తెలుగు భాషలో ఐఎఎస్ సాధించిన పీవో రాల్ తెలుగుపై తనకున్న పట్టుతో ఆదివాసీల ఇలవేల్పుల చరిత్రను సమగ్ర అధ్యనం చేసి త్వరలో పుస్తక రూపంలో మన ముందుకు తీసుకొస్తున్నారు. ఇందులో ఆదివాసీలకు సంబంధించిన ఎంతో విలువైన సమాచారం, సంప్రదాయ పద్దతులు దాగి ఉండనున్నాయి.

**భవిష్యత్తు తరాల కోసం ఆదివాసీల ఇలవేల్పుల చరిత్ర**

ఆంధ్ర, తెలంగాణ గోదావరి తీర ప్రాంతాల్లో సుమారు 142 ఇలవేల్పులు వెలిసిన ప్రదేశాలను సందర్శించి ఆదివాసి పెద్దమనుషులను, పూజరులను కలిసి 7గట్టు గోత్రాలు, 750 ఇంటిపేర్లతో ఉన్న ఇలవేల్పుల చరిత్రను పీవో సేకరించారు. సేకరించిన ఈ సమాచారాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఐటీడీఏ పీవో రాహుల్ స్వయంగా ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు. త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది. రాబోయే తరానికి ఈ ఆదివాసి చరిత్ర ఎంతగానో ఉపకరించనుంది.

22 అంశాల ఆధారంగా సేకరించబడిన సవివివరణాత్మక సమాచారం

కోయ తెగలో వివిధ కులదేవతల ఆవిర్భావ కథలు, పూజా విధానాలు,పండుగలు, ఇలవేల్పుల పండుగలు జరుపుకునే సమయము,వాటి వెనుక ఉన్న లోతైన అర్థాలను సమగ్రంగా పరిచయం చేసిన విశ్వసనీయమైన ప్రయత్నం ఈ పుస్తకంలోకి ఐటీడీఏ పీవో రాల్ తీసుకురానున్నారు. ఆధునికత ప్రభావంతో వేగంగా మారుతున్న జీవనశైలిలో కనుమరుగవుతున్న ఈ ఆచారాలను లిఖిత రూపంలో భద్రపరచటం గమనార్హం. ఈ గ్రంథం ద్వారా కోయ తెగ ఆధ్యాత్మిక వారసత్వాన్ని గౌరవిస్తూ భవిష్యత్తు తరాలకు ఒక అమూల్యమైన సంపద అందజేయడం చోటు చేసుకుంది. కోయ కులదేవతల అధ్యయనం ద్వారా మనకు ప్రకృతి మానవ సంబంధం,సామాజిక జీవనస్ఫూర్తి, భక్తి యొక్క సరళమైన శక్తివంతమైన రూపం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు అలాగే సాంస్కృతిక సంపదపై ఆసక్తి కలిగిన ప్రతి పాటకునికి ఒక విశ్వసనీయ మార్గదర్శిగా నిలుస్తుందనటంలో ఏమాత్రము అతిశయోక్తి లేదు. ఈ అరుదైన సమగ్ర సంకలనం రూపకల్పనను పీవో రాల్ త్వరలో మన ముందుకు తీసుకురానున్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం..

**మణుగూరు. జనవరి 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన 14 పంచాయతీలకు సంబంధించిన ఆదివాసీ సర్పంచ్, ఉప సర్పంచులకు ఆదివారం నాడు మణుగూరు పట్టణంలోని అశోక్ నగర్ లోగల ఆదివాసీ(గిరిజన)భవనంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ జెఏసి నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ చట్టాలను అమలు చేస్తూ,హక్కులను కాపాడుకోవాలని,అదే విధంగా అన్ని పంచాయతీల ప్రజాప్రతినిధులు ప్రజలు సమన్వయంతో కలసికట్టుగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా పనిచేసి ఆదర్శవంతమైన గ్రామపరిపాలనను అందించాలని, ఎక్కడా వివక్షత కు తావు లేకుండా అందరినీ సమదృష్టితో చూస్తూ జనరంజకమైన పరిపాలనను అందించాలని వారు సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం.క్రిష్ణ మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకముంచి ఓటువేసి గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.పంచాయతీ పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ,గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా గ్రామ సేవకుడిగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన తెలిపారు.



# మేడారం పనులపై నిర్లక్ష మెందుకో..?!!

- ఇంకాపనులు కొనసాగడంలో అంతర్యం,,
- జాతరకు వేళాయె భక్తులు వస్తుండె,,
- నిర్లక్షం వీడకపోతె చర్యలు తప్పవని హెచ్చరిక,,
- పర్యటించి పనులుపరశీలించి అసంతృప్తి వ్యక్తం,,



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి 04**

మేడారంపనులపై నిర్లక్షపు నీడవెంటాడుతుంది జాతర సమీపిస్తుంది,ఇంకాపనులు చేస్తుండటం ఏమిటనీ మంత్రులు అధుకారులను ప్రశ్నించారు, మేడారాన్ని ఆదివారం సందర్సించారు వరంగల్ ఇంచీర్జిమంత్రి పొంగులేటి శిను,పంచాయతీ రాజ్ శాఖల మంత్రిసీతక్క, ఎంపిబలరాం నాయకు సందర్సించారు అధికారులు, పోలగసులు, పూజారులు పొంగులేటికి ఘన స్వాగతం పలికారు, సమ్మక్క సారలమ్మ దేవతలను దర్సించుకున్నారు ,పొంగులేటి రావడంతొ అధికారుల్లో అలజడిమొదలైంది, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పోలీసు అధుకారులు ఏర్పాట్లను చేశారు,

**పనుల పరశీలన,,,!!**

మహజాతర సందర్బంగా మేడారంలొ చేపట్టిన పనులను మంత్రులు, ఎం పి కలెక్టర్ ఎస్పి లు పరశీలించారు,,రోడ్లుపనులు ఇంకాచేయడం, చేసినపనులు క్యూరింగు లేక కంకరతేలి ఉండటం, గద్దెలపరిసరాలలొ పనులు అసంపూర్తిగా ఉండటంపై ఇంకెప్పుడు పూర్తవుతాయయ్యా అన్నారు జంపన్నవాగును సందర్సించి పనులను పరశీలించారు పనులు దగ్గరపడ్డట్లు ఉన్నాయి అంటూ అనడంపై అందరు హర్షం వ్యక్తంచేశారు, రోడ్డంతా కలియ దిరిగారు, ఏమున్నది చెప్పటానికి అంతా విస్మయంగా కనుపిస్తున్నాయని అన్నారు,

**జనవరి 15 లోపు చేయండి!!**

భక్తులరద్దీ పెరుగుతుంది ఆదివారం అనికాకుండా ప్రతీరోజు భక్తులు దర్సనాలకు వస్తున్నారన్నారు పనులు జనవరి 15 ,లోపుపూర్తిచేయండని సూచించారు, అప్పటికి పూర్తిచేయక పోతెమీకర్మ దానికి బాద్యులు మీరేవుతారన్నారు ఎవరైతె ఆలస్యం చేస్తుబాద్యులవుతారో వారిపై చర్యలుతప్పవన్నారు అనంతరం సమీక్షసమావేశం నిర్వహించారు, ఈకార్యక్రమంలొ కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ కేకన్ అదనపు కలెక్టర్ మహేందర్ ఐటిడి ఏ పీ ఓ చిత్రమిశ్రా, జి ,ఆర్ అండ్ బి అధికారులు, పి అర్ అధికారులు,ఐ బి అధికారులు, దేవాదాయ అధికారులు, పూజారులు, తహశీల్దార్ సురేష్ బాబు,ఎంపిడి ఓ,, ములుగు డి ఎస్పి రవీందర్,పస్రా సి ఐ దయాకర్ పస్రా ఎస్ ఐ తాజొద్దీన్, నార్లాపురం ఎస్సై అచ్చుకమాలాకర్, తాడ్వాయి ఎస్సై జగదీష్, తదితరులు




# లేబర్ కోడ్ల రద్దు వరకు కార్మికుల పోరాటం కొనసాగాలి – కొప్పుల రఘుపతిరావు

**వాజేడు, జనవరి 4 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు పరిధి లోని గుమ్మడిదొడ్డి గ్రామంలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రఘుపతి రావు మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేలా లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. పనిగంటలు పెంచి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని, సంఘాల ఏర్పాటు హక్కును కూడా హరిస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, వ్యవసాయం మీద ఆధారపడిన కార్మికుల జీవనాధారాలను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మిక-కర్షక ఐక్య పోరాటాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# వైరా మూడో వార్డులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

- ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు రాష్ట్రమార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజా

**వైరా, జనవరి 4, డిడి 9 వార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకట్ గౌడ్, సురభి శీను, ఉయ్యూరు సత్యనారాయణ ముందుగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉప చైర్మన్ బొర్రా రాజశేఖర్,టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,ఎ ఎంసి చైర్మన్ బొల్లా గంగారావు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఉయ్యూరు నాగేశ్వరరావు,వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, సురభి శీను, ఉయ్యూరు సత్యనారాయణ, అంబటిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధే శ్వాసగా పనిచేయండి

- **సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ**

**చింతకాని,జనవరి 04,(డీడీ9 వార్త):**

అభివృద్ధే శ్వాసగా వనిచేస్తే.. ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ పేర్కొన్నారు. ఆదివారం చింతకాని మండలం నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో నారాయణ మాట్లాడుతూ నేతాజీ చిన్నతనం నుంచి సామాజిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తి అని జర్నలిస్టుగా ఈ గ్రామ సమస్యలు తనకు తెలుసునని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తాడని అన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి నూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నేతాజీ నేరడ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాడని పేర్కొన్నారు. అంతకుముందు నేతాజీయువజన సంఘం ఆధ్వర్యంలో 50కేజీల కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, నూతన సర్పంచ్లు నేతాజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి నురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ నభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఏవూరి రవీంద్రబాబు, రామాంజనేయులు, కూచివుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, సీనియర్ నాయకులు దూసరి శ్రీరాములు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు తేలు కుంట్ల శ్రీనివాసరావు, నూతన సర్పంచ్ లు , సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గండారపు ఆశకు ఘన నివాళులు

**బోనకల్,జనవరి 04,(డీడీ9 వార్త):**

మండలంలోని స్టేషన్ బోనకల్ కు చెందిన చతిస్గడ్ రాష్ట్రంలోని బొగ్గు గనుల శాఖ జిఎం రాజేందర్ మాతృమూర్తి గండారపు ఆశ ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ నేత మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ డిసిసి బీ డైరెక్టర్ ఉమ్మనేని కోటయ్య, ఇరిగేషన్ డి ఈ లు తమ్మరపు వెంకటేశ్వర్లు,రాజేష్ రమణారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి ఏడుకొండలు,వివిధ పార్టీల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

# రాజకీయంగా కనుమరుగైపోతామనే సీపీఎం నాయకుల అడ్డగోలు ఆరోపణలు

- **పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్**
- **ప్రజాస్వామ్యయుతంగా పాలన కొనసాగిస్తున్న భట్టి పై ఆరోపణలు తగవు : బీపీ నాయక్**
- **మధిర నియోజకవర్గంలో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో కొనసాగుతున్న అభివృద్ధి**
- **మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు**
- **ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే తగిన మూల్యం తప్పదు**
- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు**
- **విలేకర్ల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**బోనకల్,జనవరి 04,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై సిపిఎం పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన సిపిఎం పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యల తీరును ఆయన తప్పుబట్టారు.భట్టి విక్రమార్క ప్రోత్బలంతోనే మధిర నియోజకవర్గంలో సిపిఎం నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా కనుమరుగైపోతామేమోనని సిపిఎం పార్టీ నాయకులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారన్నారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పాలకులు దోచుకుని దాచుకున్నారే తప్ప అభివృద్ధిని పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన దుయ్యబట్టారు,కానీ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పని తీరును చూసి రాజకీయంగా భవిష్యత్తు కనుమరుగవుతుందని ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. మధిర నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,ఆ అభివృద్ధి మీ కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు,గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర,నియోజకవర్గ వ్యాప్తంగా తమ పార్టీని ప్రజలు ఆదరించిన తీరే భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు,రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడుతూ సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇప్పటికైనా సిపిఎం పార్టీ నేతలు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు,అనంతరం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,యువ నాయకుడు బిపి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో సిపిఎం పార్టీ నాయకులు కావాలనే కాంగ్రెస్ కార్యకర్తలపై ఉసిగొల్పుతూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు,భట్టి విక్రమార్కకు సంబంధం లేని విషయాలను ఆధారాలు లేకుండా వారికి ఆపాదించడం సరైంది కాదని,ఆ విధానాన్ని వారు మార్చుకోవాలన్నారు,అభివృద్ధిలో కలిసి వస్తూ,సలహాలు సూచనలు ఇచ్చే పార్టీలను స్వాగతిస్తామన్నారు.గ్రామాల్లో సిపిఎం పార్టీపై ప్రజాధారణ తగ్గుతుందని చేస్తున్న మీ విమర్శలు అర్ధరహిత్యంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యయుతంగా తమ నాయకుడు పరిపాలన కొనసాగిస్తున్నాడే తప్ప గతంలో మీ పాలకుల మాదిరి ఏ తప్పుడు పనులు చేయడం లేదని తెలియజేశారు. ఈ సమావేశంలో రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామ కోటేశ్వరరావు,రావినూతల సర్పంచ్ భూక్యా భద్రు నాయక్,బోనకల్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు మరిది శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆది దేవతల పండుగ....
# ఆదివాసి సంస్క్రృతి నిండుగ!!

- **సమ్మక్క సారలమ్మ గాద్దెల పునరుద్దరణప్రజల ఆకాంక్ష,,,**
- **శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆసియా ఖండంలొఖ్యాతి,,**
- **పెద్ద జాతరగా కీర్తి పొంది సంస్కృతి సంప్రదాయలు దేశంలో,,,**
- **నలుమూలల అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిదూటకు గద్దెల పునర్నిర్మాణం చేయడం**
- **సీతక్క కృషి ఎనలేనివిధంగా ఉంది,,,**
- **ములుగుజుల్లాకాంగ్రేసుపార్టి ఎస్టి సెల్ నేత మహిపతిరచనారావు**

**ఏటురునాగారం క్రైం డిడి9 జనవరి 04**

సమ్మక్క సారలమ్మ దేవతలు తెలంగాణ ప్రజల ప్రతిక ఆత్మగౌరవంగా నిలిచిన సందర్భం చూస్తున్నాం కోయ సంస్కృతి మౌకిక సాహిత్యం కాకుండ లిఖిత పూర్వంకంగా ఉన్న చరిత్ర అని ప్రపంచనీకీ చాటి చెప్పి ప్రయత్నం

అనేక మంది భక్తుల కోరిక మేరకు, చరిత్ర కారుల సలహా తో, మేధావుల సహకారం, పూజారుల అనుమతి తొ పునరాధరణ చేయడం జరుగుతుంది

శ్రీ సమ్మక్క సారలమ్మ ఇండిజినియస్ ఆర్కియాలజికల్ రిసర్చ్ సెంటర్ వారి పరిశోధన గ్రంధాల ఆదరంగా 150 వేల్పుల తలపుతుల నుండి సేకరించిన సమాచారం తో యూనివర్సిటీ మేధావుల పునఃపరిశీలన చేసిన తర్వాత ప్రతి బొమ్మనీ చారిత్రిక ఆధారాలు తో పొందుపరచడం జరిగింది ఎలాంటి విమర్శలకు తావు రాకుండా ఒకటికి పదిసార్లు ఆలోచన చేసి కోయ వేల్పుల గొట్టు గోత్రాలు పొందుపరచడం జరిగింది అధ్యయన కారులకు ఎలాంటి సందేహం ఉన్న వారికీ పుస్తక రూపం లో త్వరలోనే అందిస్తాం అన్నారు కుల మతాలకు అతీతంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా చారిత్రిక అంశాలు ఆధారాలతో పొందుపరిచేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిజేశారు.

గద్దెల పునర్నిర్మాణంలో సుమారుగా 4 000 టన్నులకు పైగా వినియోగిస్తున్నారు. 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 46 భారీ గ్రానైట్ రాతి స్తంభాల నిర్మిస్తున్నారు. భక్తులు దర్శించుకునే స్తంభాలను ఏర్పాటు చేసి వెదురు ఆకృతులను కోయ సంప్రదాయం జీవ కళల ప్రకృతి రమణీయంగా తీర్చిదిద్దుతున్నారు. 59 శిల్పాలను సమ్మక్క వంశానికి చెందిన వాటిని ప్రతిష్టించారు.

ఈ పరిసర ప్రాంతంలో 7000 కోయ సంస్కృతిని సంబంధించిన వంశ చరిత్రకు సంబంధించిన శిల్పాలు 750 కోయ వంశాల పేర్లను సూచించేలా తీర్చిదిద్దారు. భారీ తోరణాలను ఆలయానికి సొగసులు అద్దేల వివిధ పరిమాణాలలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నారు. 50 అడుగుల ఎత్తులో ఉన్న ఒక ప్రధాన తోరణం, 40 అడుగుల ఎత్తులో ఉన్న మూడు తోరణాలు,30 అడుగుల ఎత్తులో ఉన్న ఐదు ప్రత్యేక తోరణాలు ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటిని 250 మంది నిపుణులైన శిల్పులు చెక్కుతున్నారు. ఈ భారీ ఆదివాసి చరిత్ర నిర్మాణానికి డాక్టర్ హరిప్రసాద్ నేతృతం వహిస్తున్నారు. 1000 సంవత్సరాల చరిత్రను వెలికి తీయడంలో శ్రీ సమ్మక్క సార్లమ్మ ఆర్కేయాలజి సంస్థ వారి శ్రమ ఫలిస్తున్నది. మౌఖిక రూపంలోఉన్న కథకు ,తాళ పత్ర గ్రంధాలు కూడా ఈ నిర్మాణానికి వెన్నుదన్నుగా నిలుస్తూ గొప్ప చరిత్రను నిలబెడుతున్నాయి. ఇందులో ఎటువంటి అనుమానాలు ఉన్న సందేహాలకు తావివ్వకుండా ఉండేందుకు, ఈ రీసర్చ్ సెంటర్ ను సందర్శించి నివృత్తి చేసుకోవచ్చు. త్వరలో ఈ చరిత్రను తెలిపే గైడ్లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటుంది ఎవరికి కూడా ఇలాంటి అనుమానాలు అవసరం లేదు చరిత్ర ఆధారంగానే ఇక్కడ నిర్మాణం జరుగుతుంది. 12 రకాల పవిత్రత గల వృక్షాలను, 140 రకాల ఔషధ మొక్కలను నాటుతో సంజీవని వనాన్ని ఇక్కడ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు.

జాతర యొక్క విశిష్టతను తెలియజేసేందుకు సమ్మక్క తల్లి గద్దెల కు చేరుకున్న ప్రధాన ద్వారం అడ్డంగా రెండు వరుసలలో 18 దుప్పుల చిహ్నాలు నెలవంక ,ఏనుగు చిత్రం, ఆదిశక్తి పులి, తూత కొమ్ము, చక్రం ,రంభ ,నాగుపాము ,కల కోడి, కలక తామర పువ్వు, సూర్య చంద్రులు , జింక,సింహం, మనుబోతు ,త్రిశూలం, వంటికొమ్ము దుప్పి, ఖడ్గ మృగం ,ఎద్దు , ఎండి ముక్కు ,కొకడి వంటి చిత్రాలను చెక్కించి శిల్పాలను అమరుస్తున్నారు.ములుగుజిల్లా కాంగ్రేసుపార్టి ఎస్టి సెల్ నాయకురాలు మహిపతి రచనారావు వివరించారూ



# ఊరి మధ్యలో మిల్లు...
# రోగాలు ఫుల్!





**నిబంధనలను తుంగలో తొక్కి ఊరి మధ్యలోనే రైస్ మిల్లును ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతు వ్యాపారుల పై స్థానికులు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు రైస్ మిల్లు నుంచి వెలువడుతున్న దుమ్ము ధూళి, పొట్టు వ్యర్థాలు, దుర్వాసన కారణంగా తీవ్ర అనారోగ్యపాలు కావాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతే కాదు మిల్లు నడిపేందుకు కావాల్సిన కనీస అనుమతులు కూడా లేకుండానే మిల్లు నడుపుతున్నట్లు. వారు ఆరోపిస్తున్నారు**

- **నిబంధనల తుంగలోతొక్కి నిర్వహణ**
- **పట్టించుకోని అధికార యంత్రాంగం**
- **దుమ్ము,దుర్వాసనలతో అల్లాడుతున్న గిరిజనం**
- **మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం**

**మంగపేట జనవరి 04డీడ9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఊరి మధ్యలో ఏర్పాటు చేసిన రైస్ మిల్లుతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు నుంచి వెలువడుతున్న దుర్వాసన, ధూళి, చెత్త నీటితో గ్రామమంతా కంపుతో నిండిపోయి, ప్రజలు నిత్య నరకం అనుభవిస్తున్నారు. రైస్ మిల్లులో నుంచి వచ్చే మురుగు నీటిని సరైన శుద్ధి చేయకుండా బహిరంగంగా వదిలేయడం వల్ల పరిసరాల్లో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాసకోశ వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గ్రామ నడిబొడ్డున పరిశ్రమ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేకుండా మిల్లు నడుస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు, సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్లుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి వచ్చి పక్కనే ఉన్న ఇళ్లలోకి చేరుతోందని, దీంతో నివాసయోగ్యం కాని పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు దుర్వాసన తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పౌర సరఫరాల శాఖ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి మిల్లుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మిల్లును గ్రామం బయటకు తరలించాలి లేదా కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న ఈ మిల్లుపై అధికారులు ఎప్పుడు చర్యలు తీసుకుంటారోనన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.




## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కూలీల ఆటో పల్టీ..

- **ఒకరు మృతి, 14 మందికి గాయాలు**

**వాజేడు,జనవరి 4,(డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జాతీయ రహదారి-163పై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే జగన్నాథపురం నుంచి మండపాక వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బొజ్జ ఎస్సు (24) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడిగా గుర్తించారు,మరో 14 మందికి స్వల్ప గాయాలు కాగా వారిని వెంటనే 108 అత్యవసర వాహనం ద్వారా ఏటూర్నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు గాయపడినవారు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కూలీలు, వెంకటాపురం మండలంలో ఇంటి నిర్మాణ స్లాబులు వేయడానికి వచ్చి పనులు పూర్తిచేసుకుని తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనదారులు అతివేగంగా రావడంతో ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వాజేడు ఎస్ఐ జగ్గుల సతీష్‌సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు





## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

**మణుగూరు. జనవరి 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని, కూనవరం గ్రామం లోని చెట్టిపల్లి.రాజశేఖర్ స్వామి వారి ఇంట ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్వాములంతా అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి అభిషేకంతో పాటు పడిపూజ నిర్వహించారు.గురుస్వాములు కాశి గురుస్వామి, శ్రీను గురుస్వామి,నాగేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములంతా అయ్యప్ప భజనలు చేస్తూ.. భక్తి గీతాలు ఆలపిస్తూ తన్మయత్వం చెందారు.గురుస్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి,సౌభ్రాతృత్వం తో కలిసి మెలసి జీవించాలని,ప్రతిఒక్కరిలో భక్తి భావం పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి మనిషిలో కామ,క్రోధ, మధ,మాత్సర్యాలు మాయమై, వాటి స్థానంలో ప్రేమ, శాంతి, త్యాగం, సహనం మొదలగు లక్షణాలు పెంపొందాలని, అయ్యప్ప దీక్ష ఉద్దేశం కూడా అదేనని వారు తెలియచేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పడిపూజ కార్యక్రమానికి హాజరైన స్వాములు, భక్తులు అందరికీ రాజశేఖర్ స్వామి వారి ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం జరిగింది.

